
సెల్ఫ్‌రీడింగ్‌పై విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో ఎస్ఈ వేణుమాధవ్

వినియోగదారుడే సెల్ఫ్ రీడింగ్ తీయొచ్చు

- ఆండ్రాయిడ్ ఫోన్‌లోని ప్రత్యేక యాప్ ద్వారా సదుపాయం
- విద్యుత్‌శాఖ ఎస్ఈ వేణుమాధవ్ వెల్లడి

జనగామ, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్రత్యేక యాప్ ద్వారా వినియోగదారుడే స్వయంగా తమ విద్యుత్ మీటర్‌ను సెల్ఫ్ రీడింగ్ చేసుకొని బిల్లు చెల్లించవచ్చని ట్రాన్స్‌కో జనగామ జిల్లా ఎస్ఈ తంగెళ్లపల్లి వేణుమాధవ్ తెలిపారు. గురువారం ఆయన జనగామలోని డివిజన్ కార్యాలయంలో జనగామ టౌన్-2 సెక్షన్ విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారి టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీలో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాలతో సెల్ఫ్ రీడింగ్ అనే ప్రత్యేక యాప్ (TGNPDCL IT) ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లే స్టోర్ నుంచి టీజీ ఎన్పీడీసీఎల్ ఐటీ యాప్‌ను ప్రతీ వినియోగదారుడు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌ను సంస్థ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి జనగామ టౌన్ టూ సెక్షన్‌ను ఎంపిక చేయడం శుభ పరిణామమని ఆయన అన్నారు. టౌన్ టు సెక్షన్‌లో పనిచేసే సిబ్బందిని డిస్ట్రిబ్యూషన్ వారీగా గ్రూపులు తయారుచేసి ఒక్కో డిస్ట్రిబ్యూషన్‌లో ప్రతి ఒక్క వినియోగదారుడికి సెల్ఫ్ రీడింగ్ యాప్‌పై అవగాహన కల్పించి వందశాతం టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా సీనియర్ అకౌంట్ ఆఫీసర్ జయరాజు, జనగామ డివిజనల్ ఇంజినీర్ ఎంఎల్ఎన్ రెడ్డి, జనగామ ఈఆర్‌వో అకౌంట్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, జనగామ సబ్ డివిజన్ ఇంజినీర్ వేణుగోపాల్, టౌన్ టు సెక్షన్ ఏఈ పీ శంకర్, ఎస్ఎల్ఐ ఎస్ రవీందర్, రాంబాబు, హనుమ, బీ బాలు, కే స్వామిదాస్, రమేశ్, తిరుమల్‌రెడ్డి, వీరేశ్, అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

జనగామ, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం జనగామ కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కూలీలు, కార్మికులు ధర్నా చేపట్టారు. ఉపాధి హామీ కూలీల పని దినాలను 100రోజుల నుంచి 200 రోజులకు పెంచడం సహా రోజువారీ వేతనం రూ.600 చెల్లించాలని, గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భూమిలేని నిరుపేదలు, కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని, పని ప్రదేశంలో చనిపోయిన కూలీలకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.


కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుతున్న వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు

సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు

చలివేంద్రం వద్ద వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యూస్ పంపిణీ

బచ్చన్నపేట, జూన్ 6 : సామాజిక సేవే లక్ష్యంగా వాస్విక్ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రమేశ్‌రెడ్డిలు కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ కుమార్తె మహతి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి ప్రజలకు ఉచితంగా జ్యూస్ (పండ్ల రసాలను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుమారుడి పేర ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, రాజనర్సయ్య, వివిధ పార్టీల నాయకులు గంధమల్ల నరేందర్, షబ్బీర్, అనిల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సిద్ధులు, గంగరబోయిన మహేందర్, క్రాంతికుమార్, మల్లారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

మా తల్లిని రక్షించండి..

దాతల సహకారం కోసం కుమారుల ఎదురుచూపులు

దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న కుమారులు

తొర్రూరు, జూన్ 6: జన్మనిచ్చిన తల్లి ఆరోగ్యం క్షీణించడంతో రక్షించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని కుమారులు దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామానికి చెందిన బేడ బుడగజంగాల కులానికి చెందిన పస్తం ముత్యాలు భర్త ముత్తయ్య ఇతర ప్రాంతాల్లో సంచరిస్తూ జీవనోపాధి పొందేవారు. వీరికి ముగ్గురు కుమారులు రాజేశ్, రమేశ్, సాయి ఉన్నారు. వారి చిన్నతనంలోనే తండ్రి ముత్తయ్య హెచ్ఐవీతో మృతిచెందగా, అప్పటి నుంచి తల్లి ముత్యాలు పోషన చూసుకుంటున్నది. కాగా, ఆరు నెలలుగా తల్లి ఆరోగ్యం క్షీణించడంతో మంచం పట్టింది. తల్లికి వైద్య పరీక్షలు చేయించడానికి ఆర్థిక స్తోమత లేని కుమారులు తల్లిని కాపాడాలంటూ గ్రామంలోని యువతను కోరగా వాట్సాప్ ద్వారా వైరల్ అవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం, దాతలు సహకరించి తమకు ఆర్థిక సాయం అందించి తమ తల్లిని కాపాడాలని కుమారులు కోరుతున్నారు. వాట్సాప్ గ్రూప్‌నకు సంబంధించిన కమ్మగాని శ్యామ్ ఫోన్‌పే, గూగుల్ పే నంబర్ 99499 49907కు దాతలు సాయం అందించి సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

బచ్చన్నపేట : ఆలీంపూర్‌లో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఎంపీటీసీ మసూద్

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లులో ప్రతిజ్ఞ చేయిస్తున్న సెక్టోరియల్ అధికారి నర్సింహారావు

సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

- విద్యార్థులకు యూనిఫాంలు, మధ్యాహ్న భోజన సదుపాయం
- ఉచిత పుస్తకాలతోపాటు సకల సౌకర్యాలు
- పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి
- బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

పాలకుర్తి : ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

బచ్చన్నపేట, జూన్ 6 : సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని, బడిఈడు పిల్లలంతా సర్కారు బడిలోనే చేరాలని ఆలీంపూర్ ఎంపీటీసీ ఎండీ మసూద్ కోరారు. గురువారం గ్రామంలో హెచ్ఎం యాదయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో ఉచితంగా యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు ఆటపాటలు నేర్పిస్తారని తెలిపారు. బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సర్కారు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటి, బాలకిషన్, రమణి, నర్సమ్మ, పాఠశాల ఎస్ఎంసీ చైర్‌పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు వినోద, విజయ, రమాదేవి, ఆశ వర్కర్ ప్రమీల, వీవోఏ లలిత, ఫీల్డు అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పారుపల్లి నర్సిములు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మమత పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో రాములు, పాలకుర్తి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సాయం శోభారాణి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం పాలకుర్తి, విస్నూర్‌లో నిర్వహించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలు, రాజకీయ నాయకులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. పాలకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, హెచ్ఎం శోభారాణి మాట్లాడారు. పాఠశాల ఇన్‌చార్జి ఓరుగంటి రమేశ్ బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ దీపిక్, ఉపాధ్యాయులు నాగయ్య, బలరాం, నర్సింహామూర్తి, అశోక్, విజయ్‌కుమార్, మాలతి, శోభ, విస్నూర్ పాఠశాల హెచ్ఎం పెనుగొండ సోమన్న, విస్నూర్ ఎంపీటీసీ మాటూరి యాకయ్య, మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య, ఎన్ఆర్ఐ దొంతినేని వెంకటేశ్వర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నకీర్త రేణుక, పొలాస రజనీ, బాలగాని సువర్ణ, సుమలత, కవిత, హేమలత పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సింహారావు కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని చాగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ఈ నెల 19వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. మండల నోడల్ అధికారి కొమురయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలంలోని తమ్మడపల్లి(జీ)లో హెచ్ఎం సీతారామయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో తాటిచెట్టుపై పిడుగు

చిల్పూరు, జూన్ 6 : మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడింది. గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

కేయూ పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షల రీషెడ్యూల్

హనుమకొండ చౌరస్తా, జూన్ 6 : కేయూ పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్ష టైంటేబుల్‌ను రీ షెడ్యూల్ చేస్తూ పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ఎల్ సౌజన్య విడుదల చేశారు. మొదటి పేపర్ 11న, రెండో పేపర్ 13న, మూడో పేపర్ 15న, నాలుగో పేపర్ 19న, ఐదో పేపర్ 21న, ఆరో పేపర్ 24న ఉన్నట్లు తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

రేపటి నుంచి దూరవిద్య ఎమ్మెస్సీ ప్రాక్టికల్స్

హనుమకొండ చౌరస్తా, జూన్ 6 : కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం అందిస్తున్న పీజీ బోటనీ, జూవాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కోర్సుల ప్రథమ సంవత్సరం విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షలు ఈ నెల 8 నుంచి జరుగుతాయని సంచాలకుడు వల్లూరి రామచంద్రం, సహాయ సంచాలకుడు బట్టి వెంకట గోపీనాథ్ తెలిపారు. ఈ నెల 8న వృక్షశాస్త్రం, 9న భౌతికశాస్త్రం, 12న జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, 13న రసాయనశాస్త్రం ప్రాక్టికల్స్ ఉంటాయని వివరించారు. పరీక్షలు రోజూ ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు.

బావిలో పడిన ట్రాక్టర్

కేసముద్రం, జూన్ 6: మండలంలోని తాళ్లపూసపల్లి శివారు ధర్మారం తండాలో ట్రాక్టర్ బావిలో పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తండాకు చెందిన రమేశ్ ట్రాక్టర్‌తో పొలం దుక్కి దున్నుతండగా ట్రాక్టర్ ఇంజిన్ టైరు విరిగి దూసుకెళ్లి బావిలో పడింది. రమేశ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. బావిలో పడిన ట్రాక్టర్ ఇంజిన్‌ను క్రేన్ సహాయంతో బయటకు తీశారు.

వెబ్ సిరీస్‌ను ప్రారంభిస్తున్న నిర్మాత సాయిప్రసన్నచారి

'ఎదురింటి అమ్మాయి' వెబ్ సిరీస్ షూటింగ్ ప్రారంభం

తొర్రూరు, జూన్ 6: మండల కేంద్రానికి చెందిన కళాకారులు నిర్మిస్తున్న ఎదురింటి అమ్మాయి వెబ్ సిరీస్ షూటింగ్‌ను గురువారం ప్రారంభించారు. వరంగల్‌లోని భద్రకాళీ అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్మాత బత్తోజు సాయిప్రసన్నచారి ప్రారంభించి మాట్లాడారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్‌ను వరంగల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తామని, త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని పాఠకుల ముందుకు రాబోతుందన్నారు. హీరోయిన్‌గా బుట్టబొమ్మ(శృతి), హీరో మహేశ్‌చంద్ర, కెమెరామెన్‌గా భోగ వివేక్, డైరెక్టర్‌గా రాగి ఈశ్వర్‌ప్రసాద్‌శర్మ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ గద్దల అఖిల్, రెడ్డబోయిన దిలీప్‌కుమార్, భరత్, శైలేందర్, శరత్, సంజయ్, హరీశ్, సూర్య పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీధర్‌రావు, నాయకులు

ఎంపీ కావ్యను కలిసిన పాట్లపల్లి శ్రీధర్‌రావు

చిల్పూరు, జూన్ 6 : హనుమకొండ కనుకదుర్గ కాలనీలోని వరంగల్ ఎంపీ కడియం కావ్య నివాసంలో ఆమెను చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ పొట్టపల్లి శ్రీధర్‌రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఎంపీ కడియం కావ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీధర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మర్రి దుర్గాప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, మండల నాయకులు భూక్యా రమేశ్‌నాయక్, సాధం నర్సింహులు, జీడి ఆనందం, మారబోయిన ఎల్లయ్య, పేరాల సుధాకర్, రత్నాకర్‌రెడ్డి, వేల్పుల గట్టయ్య, బొట్టు చేరాలు, ధార అనిల్‌పాల్ పాల్గొన్నారు.

కేయూలో కొనసాగుతున్న విచారణ

11 మంది రిమాండ్‌కు.. పరారీలో ఆరుగురు

హనుమకొండ చౌరస్తా, జూన్ 6 : కేయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో డిగ్రీ సెమిస్టర్ పరీక్ష పేపర్లు మార్చిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. కాసులకు కక్కుర్తిపడిన కొంతమంది దినసరి వేతన కూలీలు పరీక్ష పేపర్ బండిల్స్ నుంచి ఆన్సర్ బుక్‌లెట్స్‌ను గుట్టుగా విద్యార్థులకు అందజేశారు. జవాబులు రాసిన అనంతరం వాటిని తిరిగి యథావిధిగా బండిల్స్‌లోకి చేర్చుతుండగా సీసీ ఫుటేజీ గమనించిన పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి కేయూ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పరీక్షల విభాగంలో పనిచేసే ముగ్గురు దినసరి వేతన కూలీలను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే పోలీసుల విచారణలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పదేళ్లుగా ఎన్నో పేపర్లు మార్చినట్లు, ఇందులో ఎంతోమంది విద్యార్థులతోపాటు ప్రముఖ కాలేజీల పేర్లు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పలువురు విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాన్ని సైతం పోలీసులు విచారించినట్లు సమాచారం. మొత్తం 19 మంది వర్సిటీ దినసరి వేతన కూలీలను విచారించిన కేయూ పోలీసులు 11 మందిని రిమాండ్‌కు తరలించారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. కాగా, గత సంవత్సరం యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కాలేజీలో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగి దూరవిద్యా కేంద్రంలో బీఎల్ఐఎస్సీ ఆన్సర్ బుక్‌లెట్లను మార్చగా అప్పటి కంట్రోలర్ మల్లారెడ్డి ఇద్దరు దినసరి వేతన కూలీలను తొలగించారు కానీ రెగ్యులర్ ఉద్యోగిపై చర్యలు తీసుకోలేదు. పోలీసుల విచారణలో ఈ విషయం బయటకు రావడంతో గత సంవత్సరం ఎందుకు ఫిర్యాదు చేయలేదని వర్సిటీ అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. అప్పుడే కఠిన చర్యలు తీసుకుంటే ఈ ఘటన పునరావృతమయ్యేది కాదని వర్సిటీ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు గుసగుసలాడుతుండడం కొసమెరుపు.

పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలి

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

దంతాలపల్లి, జూన్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రుణాలను వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరతూ గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రైతులకు 50శాత్తం సబ్సిడీపై విత్తనాలు అందించి, రైతు పంటకు గిట్టుబాటు ధరలు ముందే నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పుట్టగొడుగుళ్లా పుట్టుకొస్తున్న విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లోపింస్తుండడంతో రైతాగాన్ని కొందరు మోసం చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు వెంకన్న, లింగన్న, నాగయ్య, పధుకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి బైక్ దొంగతనాలు

- విక్రయించేందుకు వెళ్లి పట్టుబడిన ముగ్గురు దొంగలు
- 8 బైక్‌ల స్వాధీనం, దొంగల అరెస్ట్
- వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరామ్‌నాయక్

గిర్మాజీపేట, జూన్ 6: ద్విచక్ర వాహనాలను చోరీ చేసి విక్రయిస్తున్న ఓ ముఠాను ఇంతెజార్‌గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మచ్చ శివకుమార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ నందిరామ్‌నాయక్ వివరాలు వెల్లడించారు. రంగు ప్రశాంత్, ఈసంపెల్లి ప్రేమ్‌కుమార్, బాలుడు ముఠాగా ఏర్పడ్డారు. జల్సాలకు అలవాటు పడిన వారు అవసరాలు తీర్చుకునేందుకు సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలను ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం ఎనిమిది ద్విచక్ర వాహనాలను దొంగిలించి రంగు ప్రశాంత్ ఇంటి వద్ద దాచిపెట్టారు. ప్రశాంత్ సొంత ఊరైన నష్కల్, జనగామలో తెలిసిన వారికి మాయమాటలు చెప్పి మూడు బైక్‌లను అమ్మేందుకు అడ్వాన్స్‌గా రూ. 30 వేలు తీసుకున్నారు. గురువారం తెల్లవారుజామున వాటిని విక్రయించేందుకు ప్రశాంత్, ప్రేమ్‌కుమార్, బాలుడు బైక్‌లను తీసుకెళ్తుండగా పోస్టాఫీస్ చౌరస్తా వద్ద పోలీసుల తనిఖీల్లో వారు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా బైక్ దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈ మూడు బైక్‌లతోపాటు ప్రశాంత్ ఇంటి వద్ద ఉన్న మరో ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ చెప్పారు. దొంగల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. సమావేశంలో ఎస్సై వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరుప్పుల 'బడిబాట'లో పాల్గొన్న డీఈవో రాము, ఉపాధ్యాయులు

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలి

బడిబాట కార్యక్రమంలో డీఈవో రాము

దేవరుప్పుల, జూన్ 6 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి, అన్ని మౌలిక వసతులు కల్పించామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని జిల్లా విద్యాధికారి కే రాము కోరారు. దేవరుప్పుల గ్రామంలో గురువారం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డీఈవో రాము పాల్గొని పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీలత, గ్రామ కార్యదర్శి వెంకన్న, హెచ్ఎంలు అంబటి అంజయ్య, రాజేంద్రకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్లు కారుపోతుల మల్లమ్మ, సంధ్య, ఉపాధ్యాయులు ఆంజనేయులు, శివప్రసాద్, ఉమారాణి, సుకుమారి, రజని, శారద, సుజాతారాణి, సదానందం, ఆర్పీ యాకస్వామి పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న ఆర్ఎంపీలు, పీఎంపీలు

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను ఆపాలి

రిలే దీక్షలో మండల అధ్యక్షుడు చంద్రమౌళి

చిల్పూరు, జూన్ 6 : ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను ఆపాలని చిల్పూరు మండల అధ్యక్షుడు చంద్రమౌళి కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 11రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఆయన రిలే దీక్షను ప్రారంభించి మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు బుయ్య గట్టయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, మండలంలోని ఆయా గ్రామాల ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న మాస్టర్

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

నర్మెట, జూన్ 6 : మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో డీవైఎస్‌వో ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉచిత సమ్మర్ కరాటే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నెల రోజులపాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు గురువారం మాస్టర్లు చోట ఖాన్, ఎర్రవెల్లి బాబులు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన మణికుమార్, నెస్కో అర్గనైజర్ శ్రీకాంత్, వలబోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే ఊరుకోం

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి

రఘునాథపల్లి, జూన్ 6 : బీసీలకు 43శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కేటాయించాలని, కుల గణన చేసి బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు కేటాయించాలని బీసీ రాజ్యాధ